COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 06 జూలై, 2022.

# విలీనం పేరుతో పాఠశాలల్ని మూసివేయవద్దు
# - సిపిఐ(యం) డిమాండ్

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే పేరుతో పాఠశాలలను విలీనం చేసి, అనేక పాఠశాలలను మూసివేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. విద్యా సంవత్సరం ఆరంభం రోజునే తమ ఊరిలో స్కూళ్ళను మూసివేయొద్దని కోరుతూ రాష్ట్రవ్యాపితంగా తల్లిదండ్రులు, పిల్లలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. మా ఊరి బడి మా ఊరిలోనే ఉండాలని చాలాచోట్ల తల్లిదండ్రులు, పిల్లలు రాస్తారోకోలు చేస్తున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. జి.వో.నెం.117ను రద్దు చేయాలని ఉపాధ్యాయులు మరోవైపు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్ళ విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ, నూతన విద్యా విధానం అమలు పేరుతో స్కూళ్ళ సంఖ్యను, ఉపాధ్యాయుల సంఖ్యను కుదించే ప్రయత్నం చేయడం గర్హనీయం. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కొత్తగా ఆరు లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. స్కూళ్ళ విలీనం వలన ఉపాధ్యాయులు, విధ్యార్థుల నిష్పత్తిని 1:40 నుండి 1:60కి పెరుగుతుంది. ఇప్పటికే అనేక పాఠ్యాంశాలకు ఉపాధ్యాయులు లేరు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్ళ విలీన ప్రక్రియ ఏ రకంగా విద్యార్థుల నాణ్యత పెంచుతుందో రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలి. అంతేగాకుండా విలీన ప్రక్రియ వలన వేలాది మంది విద్యార్థులు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. విద్యార్థినులు చదువు మధ్యలోనే మానుకునే ప్రమాదం ఉంది. కార్పొరేట్లకు ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా పూర్తి స్థాయిలో అమలు చేయడాన్ని ఖండిస్తున్నాం.

పాఠశాలలను మూసివేసే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాల్సిందిగా సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలో విద్యా విధానంపై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలతో సంప్రదించాలని కోరుతున్నాము.

# గ్యాస్ ధరలు తగ్గించాలి

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రెండు నెలల్లోపే మరోసారి గ్యాస్ ధర రూ.50లు పెంచింది. ఇది పేద, మధ్యతరగతికి గుదిబండ అవుతుంది. గ్యాస్ ధరలు తగ్గిస్తామని మోడీ ప్రజలకు హామి ఇచ్చి ఇప్పుడు తుంగలో తొక్కి కార్పొరేట్ ప్రయోజనాలకోసం రోజూ ధరలు పెంచుతున్నారు. గ్యాస్ ధర పెంపును వ్యతిరేకించాల్సిందిగా రాష్ట్ర ప్రజానీకానికి సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది. తక్షణం పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరుతున్నాము.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి